## ఉద్యోగి ఆత్మగౌరవ పతాక..

# రెవెన్యూశాఖ

**తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి**



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వానికి కీలకమైన రెవెన్యూ శాఖలో పనిచేయడం ఒక అదృష్టమనీ, ఇలాంటి వ్యవస్థలోకి రావడం మీ అందరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నానని గ్రూప్-1 ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైన అభ్యర్థులను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి అన్నారు. ప్రతీ ఉద్యోగి ఆత్మగౌరవాన్ని పదింతల రెట్టింపు చేసేది రెవెన్యూ వ్యవస్థ అనీ, ఇంతటి విలువైన ప్రభుత్వ శాఖలో మీ శక్తి మేరకు ప్రభుత్వ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించుకుని మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వి.లచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాలలో డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైన అభ్యర్థులు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి సమావేశ మైయ్యారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపడంతో పాటు రెవెన్యూ శాఖ యొక్క ప్రాముఖ్యతను, రెవెన్యూ శాఖ ద్వారా పౌర సమాజానికి సేవ చేసేందుకు ఉన్న అవకాశాలపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే నూతనంగా రెవెన్యూ శాఖలోకి వస్తున్న యువ డిప్యూటీ కలెక్టర్లకు సాదరంగా ఆహ్వానం పలికారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించి పదవులకు వన్నె తేవాలన్నారు.